ప్రజాశక్తి

బుధవారం 5 మార్చి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

గర్భిణి మృతితో ఆస్పత్రి వద్ద ఆందోళన

ఇంజక్షన్ వికటించిందని బంధువుల ఆరోపణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఇంజక్షన్ వికటించి ఏడు నెలల గర్భిణి మతిచెందింది. ఈ సంఘటన మంగళవారం కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగింది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం... పెడన మండలం జింజేరు గ్రామానికి చెందిన గర్భిణి కట్టా దుర్గా మల్లేశ్వరి (27) సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం మంగళవారం మచిలీపట్నంలోని శ్రీ రక్షిత ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చింది. పరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి వైద్యులు ఉమ్మనీరు తక్కువగా ఉన్నందున ఇంజక్షన్ చేయాలని చెప్పారు. అయితే ఇంజక్షన్ చేసిన కొద్ది సేపటికే అస్వస్థతకు గురై గర్భిణి మల్లేశ్వరి మరణించింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆస్పత్రి వైద్యురాలి ఛాంబర్లోకి వెళ్లి ఫర్నీచర్ ధ్వంసం చేశారు.

7న గన్నవరంలో డిప్యూటీ సిఎం పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - గన్నవరం : ఈ నెల 7వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, డైరెక్టర్ ఎం.కృష్ణతేజ, (మిగతా 2లో)

ఏర్పాట్లు పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు తదితరులు

ఆలపాటి గెలుపు

- 82,320 ఓట్ల ఆధిక్యత
- లక్ష్మణరావుకు 62,737 ఓట్లు
- 23 మంది అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయం సాధించారు. గత నెల 27న పోలింగ్ జరిగింది. పోలైన ఓట్ల లెక్కింపును సోమవారం ఉదయం ప్రారంభించారు. ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం ముగిసింది. దాదాపు 24 గంటలపాటు లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. మొత్తం పోలైన ఓట్లను 9 రౌండ్లలో లెక్కించారు. ప్రతి రౌండ్‌లో సగటున 28 వేల ఓట్లను లెక్కించారు. మొత్తం 2,41,774 ఓట్లు పోలవ్వగా, 26,909 ఓట్లు చెల్లలేదు. 2,14,865 ఓట్లు చెల్లినట్లు నిర్ధారించి వాటిని మొదటి ప్రాధాన్యత ప్రాతిపదికన లెక్కింపు ప్రారంభించారు. మొదటి ప్రాధాన్యతలోనే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు 1,45,057 ఓట్లు, లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. లెక్కింపు ముగిసిన అనంతరం టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి... తన సమీప ప్రత్యర్థి, పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావుపై 82,320 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రకటించారు. మొత్తం 25 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 23 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. వీరందరికి కలిపి 7071 ఓట్లు వచ్చాయి. లెక్కింపు ప్రారంభమైన తర్వాత ప్రతి రౌండ్‌లోనూ ఆలపాటికి సగటున 9 వేల నుంచి 10 వేల వరకు ఆధిక్యత లభించింది. దీంతో మూడు రౌండ్లు పూర్తయ్యే సరికే ఆయన విజయం తథ్యమనే సంకేతాలు వచ్చాయి. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎన్నికల పరిశీలకులు వి.కరుణ, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఒ ఖాజావలి, వివిధ ప్రాంతాలకు చెందిన డిప్యూటీ కలెక్టర్లు ఓట్ల లెక్కింపును పర్యవేక్షించారు. విజయం సాధించిన ఆలపాటిని పలువురు టిడిపి, జనసేన నాయకులు అభినందించారు. వేమూరు ఎంఎల్ఎ నక్కా ఆనంద్‌బాబు లెక్కింపు కేంద్రానికి వచ్చి ఆలపాటిని అభినందించారు.

ఆలపాటికి ధృవీకరణపత్రం అందిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మీ

టిడిపి, పిడిఎఫ్, ఇతర అభ్యర్థులకు రౌండ్ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు

లెక్కింపు రౌండ్	టిడిపి	పిడిఎఫ్	చెల్లనివి	లెక్కించినవి	ఇతరులు
మొదటి రౌండ్	17,194	7,214	3,070	28,312	834
2వ రౌండ్	17,527	6,742	3,005	28,000	726
3వ రౌండ్	16,722	7,404	2,978	27,993	889
4వ రౌండ్	16,236	7,828	3,035	27,992	893
5వ రౌండ్	16,916	7,535	2,800	28,000	749
6వ రౌండ్	17,028	6,844	3,331	27,974	771
7వ రౌండ్	16,447	7,251	3,358	27,926	870
8వ రౌండ్	16,900	7,201	3,229	28,202	872
9వ రౌండ్	10,087	4,718	2,103	17,375	467
మొత్తం రౌండ్లు	1,45,057	62,737	26,909	2,14,865	7071

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు : కలెక్టర్

వార్త 4లో

రంజాన్ వేళలు

5-3-2025 బుధవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.20
6-03-2025 గురువారం
సహర్ (ఉదయం) : 5.05

నల్లితో మామిడి రైతు విలవిల

- నామమాత్రంగా దిగుబడులు
- ఆశాజనకంగా మామిడి ధరలు
- టన్ను లక్షకుపైగా పలికిన బంగినపల్లి
- తోతాపురి రూ.40 వేలు

ప్రజాశక్తి - ఎ కొండూరు : ఈ సంవత్సరం మామిడి దిగుబడులు నామమాత్రంగా ఉన్నాయి. గత ఏడాది నవంబర్, డిసెంబర్, జనవరిల్లో మూడు దశలుగా మామిడి పూత వచ్చింది. మొదటి దశ పూత ద్వారా వచ్చిన కాపు మాత్రమే రైతులకు నామమాత్రంగా మిగిలింది. రెండు, మూడు దశల్లో వచ్చిన పూత నల్లి, తేనెమంచు, పేనుబంక వంటి తెగుళ్ల ధాటికి పూర్తిగా మాడిపోయింది. నల్లి తెగులు నివారణకు రైతులు ఎన్ని రకాల మందులు పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోయింది. ఉమ్మడి కష్ణా జిల్లాలో లక్షా 20 వేల ఎకరాల్లో మామిడి పంట సాగవుతోంది. ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లాలో 46 వేల ఎకరాల్లో మామిడిని రైతులు సాగుచేస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. జిల్లాలో అత్యధికంగా విస్సన్నపేట మండలంలో 12,100 ఎకరాల్లో సాగవుతుండగా, రెండో స్థానంలో రెడ్డిగూడెం మండలంలో 9,500 ఎకరాల్లో సాగుచేస్తున్నారు. అలానే ఏ కొండూరు మండలంలో 5,950 ఎకరాలు, మైలవరం మండలంలో 4300 ఎకరాలు, జి కొండూరు మండలంలో 3150 ఎకరాలు, తిరువూరు మండలంలో 2140 ఎకరాలు, గంపలగూడెం మండలంలో 1950 ఎకరాల్లో మామిడిని సాగుచేస్తున్నారు. వీటిలో రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాల్లో మాత్రమే మామిడి కాపు నామమాత్రంగా మిగిలింది. మిగిలిన మండలాల్లో నల్లి తెగులు ధాటికి మామిడి పూత పూర్తిగా మాడిపోయింది. ప్రస్తుతం ఉన్న కాపు కూడా మంగు తెగులు ధాటికి గురవుతుందేమోనని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సన్న, చిన్నకారు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. గత ఐదేళ్లుగా మామిడి తోటలపై ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టడుతున్నారు. ఇప్పటికే కొందరు రైతులు తమ పొలాల్లో మామిడి తోటలను నరికి పామాయిల్ సాగు ప్రారంభించారు. ఈ ఏడాది కూడా మామిడి ధరలు కూడా స్థిరంగా ఉండకపోవచ్చని, ప్రస్తుతం ఉన్న ధరలు 15 రోజులకు మించి ఉండవని, అందువల్ల ఈ సంవత్సరం కూడా మామిడి సాగు వల్ల నష్టాలు చవిచూడక తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. నల్లి తెగులుతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ఏ కొండూరు మండలంలో నల్లి తెగులుతో మాడిన మామిడి పూత

వ్యాపారుల పరిస్థితీ అంతంతమాత్రమే

మామిడి తోటలను కాపుకు కొనుగోలు చేసే వ్యాపారుల పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదు. ఐదేళ్ల క్రితం వరకు నల్లి తెలుగు రాకముందు మామిడి వ్యాపారులకు లాభాలు రాకపోయినా నష్టాలను చవిచూసేవారు కాదు. కానీ ప్రస్తుతం నల్లి ధాటికి వారు కూడా నష్టపోతున్నారు. గతంలో మూడు నాలుగు సార్లు క్రిమిసంహారక మందులు పిచికారీ చేస్తే సరిపోయేది. కానీ ప్రస్తుతం నల్లి తెగులు నివారణకు పది సార్లు వరకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వ్యాపారులు అదనంగా పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. దీంతో వ్యాపారులూ నష్టాల బారిన పడుతున్నారు. మరోవైపు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మామిడి తోటల్లో కాపు సరిగా లేకపోవడంతో మామిడికాయల కొనుగోలుకు వ్యాపారులు తెలంగాణ ప్రాంతంలోని కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాలకు వెళుతున్నారు.

ఆశాజనకంగా ధరలు

గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో ధరలు రైతులకు కొంత ఊరట కలిగిస్తున్నాయని చెప్పవచ్చు. ఉమ్మడి కష్ణా జిల్లాలో మామిడి కోతలు ముందుగా ప్రారంభమయ్యేది ఎన్‌టిఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలంలోనే. ఇక్కడ ఫిబ్రవరిలోనే మామిడి కోతలు ప్రారంభమయ్యాయి. పూర్తిగా కాపురాకపోవడం, మిగిలిన ప్రాంతాల్లో దిగుబడి ఇంకా రాకపోవడం, నల్లి తెగులు ధానికి కాపు తగ్గిపోవడం వంటి కారణాలతో డిమాండ్‌కు తగ్గట్లుగా దిగుబడి రాలేదు. దీంతో మొదటిగా కాపు వచ్చే రెడ్డిగూడెం ప్రాంతంలో బంగినపల్లి మామిడికాయల ధర ప్రస్తుతం మార్కెట్లో రూ.70 వేల నుండి లక్ష రూపాయల వరకు పలుకుతోంది. అలానే తోతాపురి కాయలు టన్ను రూ.40 వేల నుండి రూ.42 వేల వరకు, రసాలు టన్ను రూ.30 వేల నుండి రూ.32 వేల వరకు ధరలు పలుకున్నాయి. దీంతో మామిడి రైతులు కొంత ఊరట చెందుతున్నారు.

7న గన్నవరంలో డిప్యూటీ సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్‌పి ఆర్.గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ ప్రారంభోత్సవానికి సుమారు 5 వేల మందికిపైగా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ కె.కన్నమ్మ నాయుడు, డిపిఒ జె.అరుణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.శివప్రసాద్ యాదవ్, గుడివాడ ఆర్‌డిఒ జి.బాలసుబ్రమణ్యం, తహశీల్దారు శివయ్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, మల్కాపురం

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, మల్కాపురం గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 8-3-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.10-3-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	5000/-
2.	పారిశుధ్యపనులు -3	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
3.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
	మొత్తం - 5		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ అంబోజి పుల్లారావు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, మల్కాపురం

సం॥ జి.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, మల్కాపురం

గ్రామపంచాయతీ కార్యాలయం, తిరుమలగిరి

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 8-3-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.10-3-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	5000/-
2.	పారిశుధ్యపనులు -2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
3.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
	మొత్తం - 4		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ జి.నితిన్
ప్రత్యేక అధికారి (ఎంపిడిఓ)
గ్రామపంచాయతీ, తిరుమలగిరి

సం॥ మార్తి తిరుపతిరావు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తిరుమలగిరి

గ్రామపంచాయతీ కార్యాలయం, వేదాద్రి

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 8-3-2025 సాయంత్రం 5 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.10-3-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	5000/-
2.	పారిశుధ్యపనులు -5	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
3.	వీధి దీపాల నిర్వహణ-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
	మొత్తం - 7		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ గూడూరు పేరయ్య
సర్పంచ్
గ్రామపంచాయతీ, వేదాద్రి

సం॥ ఎ.శేఖర్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, వేదాద్రి

గ్రామపంచాయతీ కార్యాలయం, అవురుపూడి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్ / 2024 **తేది : 4-3-2025**

కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, అవురుపూడి గ్రామపంచాయతీ 2025-26 సం॥నకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఒక్కరి (1) సేవలను టెండరు పద్ధతిపై వినియోగించుకొనుటకు గాను ది. 8-3-2025 తేదీ అనగా శనివారం ఉదయం 10-30 గం.ల నుండి 12-00 గం.ల వరకు అవురుపూడి గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీలు వేసిన టెండర్లను స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ కం ఎలక్ట్రీషియన్-1	2025-26	1,000/-

కార్యదర్శి నోట్: 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
2) గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీకి పూర్తి అధికారం కలదు.
4) ధరావత్తు చెల్లించి రశీదు జతపర్చవలెను.
5) 50 సం॥లు లోపు వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులు.
6) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండర్లు ఖరారు పర్చబడును.

సం॥ కె.జగదీష్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అవురుపూడి.

CHANGE OF NAME

I, KANCHARLA MUNNA S/O KANCHARLA SUNDARA RAO R/O 4/31 Ambedkar Colony, Mudinepalli, Krishna Dist. (A.P.) 521325 Do hereby Afrim and declare that I have embraced Islam and renounced Hinduism with effect from 2nd December, 2024. hence I have changed my name to MOHAMMAD MUNNA forever.

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు మరియు ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు, విజయవాడ
క్రిమినల్. ఎం.పి. నెం. 137/2025
ఇన్
క్రిమినల్. ఎం.పి. నెం. 496/2024
ఇన్
ఎం.సి. నెం. 121/2013

బిట్వీన్:
1. కట్టెబోయిన రాజ్యలక్ష్మి
2. కట్టెబోయిన లిఖిత .... పిటిషనర్లు
మరియు
కట్టెబోయిన శ్రీనివాస్ .....రెస్పాండెంటు

ప్రతివాది చిరునామా: కట్టెబోయిన శ్రీనివాస్, తండ్రి: లేటు వెంకటేశ్వరరావు, డోర్ నెం.57-3-22, యాదవుల బజారు పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా.

పై నెంబరు తెలిపిన పిటిషన్లలో క్రిమినల్. ఎం.పి. నెం. 137/2025 ఇన్ క్రిమినల్. ఎం.పి. నెం. 496/ 2024 ఇన్ ఎం.సి.నెం.121/2013, మీరు రెస్పాండెంటు అయివున్నారు. మీకు పై తెలిపిన కోర్టు నుండి నోటీసులు పంపించినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో కోర్టువారు ప్రజాశక్తి పేపరు ప్రకటనకు ది.20.02. 2025న ఆర్డరు యివ్వటం జరిగినది. పై నెంబరు పిటిషన్లలో ది.07.04.2025నకు వాయిదా అయివున్నది. మీకు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయుచున్నాము. కావున మీరు పై తెలిపిన కోర్టుయందు ఉదయం 10.30 గం॥లకు మీరు ప్రత్యక్షంగాగానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షమున కోర్టువారు తీర్మానము చేయుదురు.

//కోర్టువారి అనుమతితో//

వాయిదా తేదీ: 07.04.2025
విజయవాడ
ది.27.02.2025

ఎం. సురేష్ కుమార్
న్యాయవాది, విజయవాడ

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.NO.84/2016 IN O.S.NO.403/2014

Between:
STBL Projects Ltd., Vijayawada, Rep. by its Managing Director, Guttikonda Veerabhadra Rao @ Balaji ....D.Hr
And
Naidu Satyanarayana (died) and others ..... J.Drs

To
J.Dr-3 Naidu Raja Rajeswari W/o. late. Naidu Satyanarayana Hindu, aged about 57 years, properties, R/o. 54-20-1/4a, B-block, Potluru Residency -5, Road No.2, Ratnanagar, CTO Colony, Vijayawada -07, Krishna District.
J.Dr-4 Naidu Naga Malleswari D/o. Naidu Satyanarayana Hindu, aged about 37 years, business, R/o. 54-20-1/4a, B-block, Potluru Residency -5, Road No.2, Ratnanagar, CTO Colony, Vijayawada -07, Krishna District.
J.Dr-5 Lalkota Vijaya Lakshmi W/o. Kamal, Hindu, aged about 36 years, Business, R/o. R/o. 54-20-1/4a, B-block, Potluru Residency -5, Road No.2, Ratnanagar, CTO Colony, Vijayawada -07, Krishna District.

Please take notice that the above-named D.Hr., got filed the above numbered Execution Petition against you and others for sale of the E.P. Schedule Property and the same stands posted to 15.04.2025 for your appearance.

Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said this. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES, D.No.32-13/1-3 ANJAIAH STREET, NEAR SIVALAYAM, MOGALRAJPURAM, VIJAYAWADA-10.

గ్రామపంచాయతీ కార్యాలయం, సూరంపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 8/2025 **తేది : 4-3-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, సూరంపల్లి గ్రామపంచాయతీ 2025-26 సంవత్సరంనకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా టెండర్లును ది. 10-3-2025వ తేదీ అనగా సోమవారం ఉదయం 10-30 గం.ల నుండి మధ్యాహ్నం 1-00 గం.ల వరకు సూరంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనివివరములు	కాల పరిమితి	ధరావత్తు (ఒక్కరికి)	రిమార్కులు
1.	స్వీపర్స్-17	2025-26 సం॥	200/-	కాంట్రాక్టు లేబర్
2.	ట్యాంకు ఆపరేటర్స్-3	2025-26 సం॥	200/-	పద్ధతిపై పని
3.	ఎలక్ట్రీషియన్-2	2025-26 సం॥	200/-	చేయుటకు
4.	నీటి సరఫరా సామాగ్రి	2025-26 సం॥	3000/-	టెండర్లు దాఖలు
5.	ప్రజారోగ్యం సామాగ్రి	2025-26 సం॥	3000/-	చేయువారు
6.	విద్యుత్ విడిభాగములు	2025-26 సం॥	3000/-	రూ.500/-లు చెల్లించి
7.	డబ్బాపంపు విడిభాగములు	2025-26 సం॥	3000/-	తీసుకొనవలెను.
8.	స్టేషనరీ	2025-26 సం॥	2000/-	

గమనిక : 1) టెండరులో పాల్గొనే వారికి పని గురించి గతంలో అనుభవము కలిగి ఉండవలెను.
2) గ్రామపంచాయతీ నగదు నిల్వలను బట్టి రోజువారీ వేతనములు చెల్లించబడును.
3) జి.ఎస్.టి. మరియు ఐ.టి. సర్టిఫికెట్లు టెండర్లు దాఖలు చేయువారు విధిగా ఇవ్వవలసి వున్నది.
4) పాత టెండరుదారులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించిన తదుపరి మాత్రమే కొత్తవారికి పేమెంట్ చేయబడును.

సం/- ఈలప్రోలు శ్రీనివాస్
సర్పంచ్
గ్రామపంచాయతీ, సూరంపల్లి

సం/- టి.లక్ష్మణరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ సూరంపల్లి.

గ్రామపంచాయతీ కార్యాలయం, సావరగూడెం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 05/2025 **తేది : 4-3-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, సావరగూడెం గ్రామపంచాయతీ నందు ది.1-4-2025 నుండి 31-03-2026 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది. 11-3-2025 మంగళవారం ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.1-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములను ఈ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరములు	కావల్సిన వ్యక్తులు	పనికాలము	ధరావత్తు
1.	ట్యాంకు వాచరు	1	1-04-2025 నుండి 31-03-2026	500/-
2.	పారిశుధ్య నిర్వహణ	2	1-04-2025 నుండి 31-03-2026	500/-
3.	ఎలక్ట్రీషియన్	1	1-04-2025 నుండి 31-03-2026	500/-

గమనిక : 1) ప్రస్తుతం పనిచేయు వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు జరుపబడును.

సం॥ అట్ల నాగేశ్వరరావు
సర్పంచ్
సావరగూడెం గ్రామపంచాయతీ

సం॥ జె.వంగిడయ్య
పంచాయతీ కార్యదర్శి
సావరగూడెం గ్రామపంచాయతీ

గ్రామపంచాయతీ కార్యాలయం, చిన్నావుటపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 5/2025 **తేది : 4-3-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిన్నావుటపల్లి గ్రామపంచాయతీ 2025-26 సంవత్సరంనకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా టెండర్లును ది. 11-3-2025వ తేదీ అనగా మంగళవారం ఉదయం 10-30 గం.ల నుండి మధ్యాహ్నం 1-00 గం.ల వరకు చిన్నావుటపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనివివరములు	కాల పరిమితి	ధరావత్తు (ఒక్కరికి)	రిమార్కులు
1.	స్వీపర్స్-8	2025-26 సం॥	200/-	కాంట్రాక్టు లేబర్
2.	ట్యాంకు ఆపరేటర్స్-2	2025-26 సం॥	200/-	పద్ధతిపై పని
3.	ఎలక్ట్రీషియన్-1	2025-26 సం॥	200/-	చేయుటకు
4.	ట్యాంకు వాచర్-1	2025-26 సం॥	200/-	టెండర్లు దాఖలు
5.	వ్యాన్ డ్రైవర్-1	2025-26 సం॥	200/-	చేయువారు
6.	విద్యుత్ విడిభాగములు	2025-26 సం॥	3000/-	రూ.500/-లు చెల్లించి
7.	నీటిసరఫరా విడిభాగములు	2025-26 సం॥	3000/-	తీసుకొనవలెను.
8.	ప్రజారోగ్యం సామాగ్రి	2025-26 సం॥	2000/-	

గమనిక : 1) టెండరులో పాల్గొనే వారికి పని గురించి గతంలో అనుభవము కలిగి ఉండవలెను.
2) గ్రామపంచాయతీ నగదు నిల్వలను బట్టి రోజువారీ వేతనములు చెల్లించబడును.
3) జి.ఎస్.టి. మరియు ఐ.టి. సర్టిఫికెట్లు టెండర్లు దాఖలు చేయువారు విధిగా ఇవ్వవలసి వున్నది.
4) పాత టెండరుదారులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించిన తదుపరి మాత్రమే కొత్తవారికి పేమెంట్ చేయబడును.

సం/- గోగులమూడి విజయలక్ష్మి
సర్పంచ్
గ్రామపంచాయతీ, చిన్నావుటపల్లి

సం/- టి.లక్ష్మణరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, చిన్నావుటపల్లి

గ్రామ పంచాయతి కార్యాలయము, మేడూరు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం.నిల్/2025 **తేది:4-03-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, మేడూరు గ్రామపంచాయతి పరిధిలో 2025-26 సం॥నకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకు గాను ది. 6-3-2025 గురువారం ఉదయం 11-00 గం.లకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరుదారుల సమక్షంలో మధ్యాహ్నం 2-00 గం.లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు కార్యాలయ పనివేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	పారిశుధ్య సిబ్బంది - 2 ఇద్దరు (స్వీపర్స్)	1-4-2025 నుండి 31-3-2026 వరకు	వ్యక్తిగత టెండర్లకు రూ. 1000/-లు లేక హామీపత్రం
2.	పిడబ్ల్యుఎస్ మోటారు ఆపరేటర్-5 (ఐదుగురు)		
3.	ఎలక్ట్రీషియన్-1 (ఒకరు), పారిశుధ్య వ్యాన్ డ్రైవర్-1		

గమనిక: అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయితీ ఆమోదమునకు లోబడి మాత్రమే టెండర్లు ఆమోదించబడును మరియు నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు చేయబడును.

(సం) జి.స్వర్ణలత
సర్పంచ్
గ్రామ పంచాయతి, మేడూరు.

(సం) వి.నరసింహారావు,
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, మేడూరు.

ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యం

సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఎఫ్ఎల్‌సి శ్రీనివాసరావు

బీమా చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

ప్రజాశక్తి-ఘంటసాల: ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు పని చేస్తుందని సప్తగిరి గ్రామీణ బ్యాంకు గుడివాడ రీజనల్ ఆఫీస్ ఎఫ్ఎల్సీ కె.శ్రీనివాసరావు అన్నారు. ఘంటసాల సప్తగిరి గ్రామీణ బ్యాంకులో నాబార్డు వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు మేనేజర్ జి.శ్రీనివాస్ దయాళ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్సీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సురక్షితమైన వేగవంతమైన సేవలందిస్తుందన్నారు. సప్తగిరి బ్యాంకులో డ్వాక్రా, రైతు, వ్యవసాయ, బంగారు, ముద్ర, విద్యా రుణాలతో పాటు ఖాతాదారులకు, సీనియర్ సిటిజన్స్కు, అధిక వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. బ్యాంకులో అందించే సేవలను ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. అనంతరం సప్తగిరి గ్రామీణ బ్యాంకులో వ్యవసాయ, బంగారు రుణాలు తీసుకున్న వి.రుద్రవరం గ్రామానికి చెందిన ఖాతాదారుడు తూము శేఖర్ ఇటీవల ఆకస్మికంగా మరణించగా ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన కింద ఆయన భార్యకు రూ.2 లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మేనేజర్ శ్రీనివాస్ దయాళ్, గొర్రెపాటి రామకృష్ణ, అహెూబలరావు, అయినపూడి విజయ్ కుమార్, గొర్రెపాటి శ్రీనివాస్, వడ్లమూడి వెంకట కృష్ణారావు, జంజనం శ్రీధర్, బ్యాంకు ఉద్యోగులు సతీష్, హరిత, శ్రీనివాసరావు, ఖాతాదారులు పాల్గొన్నారు.

త్రివేణి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: ఇటీవల ఈనాడు నిర్వహించిన వివిధ పోటి పరీక్షలలో త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించినట్లు త్రివేణి స్కూల్ అధినేత నిమ్మగడ్డ శివశంకర్ అన్నారు. మంగళవారం స్థానిక పాటిమిద త్రివేణి స్కూల్‌లో గుడివాడ మండల స్థాయిలో 20 స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్న వివిధ పోటీలలో త్రివేణి విద్యార్థులను అభినందించే సభను నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన ఎం. దివ్యశ్రీ, వి.సాయిస్నేహాలు ప్రథమ బహుమతులు సాధించినట్లు తెలిపారు.

స్పోర్ట్స్ ఫెస్ట్‌లో ఎస్ఆర్‌జిఇసి క్రీడాకారులకు పతకాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల టీమ్‌లు ఎస్ఆర్ఎంఏపి యూనివర్సిటిలో ఫిబ్రవరి 27, 28, మార్చి 1 వ తేదీల్లో జరిగిన నేషనల్ లెవల్ స్పోర్ట్స్ ఫెస్ట్‌లో మహిళల వాలీబాల్, కబడ్డీలో ప్రథమ స్థానం, పురుషుల మహిళల కంబైన్డ్ చెస్‌లో ప్రథమం, పురుషుల కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారు. అంతే కాకుండా జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ హైదరాబాద్‌లో నిర్వహించిన నేషనల్ ఫెస్ట్ లో మహిళల ఖోఖో విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ కళాశాల టీములు అన్ని రకాల క్రీడా పోటీలలో జెఎన్‌టీయూ పోటీల్లో, ఇతర క్రీడా పోటీలలో విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని తెలిపారు. ఈ బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఎం.శివ శంకర్, జి.వెంకటేష్, డి.పూజితలు, కళాశాల యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు అభినందించారు.

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA

A ACF NO : 117 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch, Represented by its Foreman / Branch Manager
...Disputant
AND
NEELAPU LAKSHMAN RAO & OTHERS
....Opponents

OPP-4: Janapareddy Rama Lakshmi, W/o. J.T.Tatajee, Hindu, aged 59 years, Prop: M/s. Chakri Constructions, E-17, A Colony, Ibrahimpatnam, N.T.R.Dist., R/o. Q.No. Flat No. 101, Aruna Sadan Apartment, VTPS Road, Near Bajaj Show Room, Ibrahimpatnam, NTR Dist,

OPP-5: Doma Padma Kumari, D/o. D.Muniyya, Hindu, aged 56 years, Asst. Executive Chemist, DM Plant, Rayalaseem Thermal Power Station, Yerragunta Mandal, Kadapa Dist., R/o. Q.No. JE-187, A Colony, Dr. NTTPS Quarters, Ibrahimpatnam, NTR Dist.,

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 27,53,028/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 4వ మరియు 5వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 11-03-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 11-03-2025 ఉదయం గం॥ 11:00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

सत्यमेव जयते
Goverment Of India

FORM NO. 17
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
R.P. No. 342 of 2023 in OA No. 203 of 2020
Bank of Baroda, Nuzvid Branch, Krishna District.
Versus
Mrs. Veerla Vijaya Lakshmi & others

To
(CDR 1) Mrs. Veerla Vijaya Lakshmi, W/o V. Srinivasa Rao, D.No. 31-22-21, Machavaram, Vijayawada, Krishna District.
(CDR 2) Mrs. Veerla Keethi Priya, D/o Veerla Srinivasa Rao, D.No. 31-22-21, Machavaram, Vijayawada, Krishna District.
(CDR 3) Mr. Veerla Srinivasa Rao, S/o V. Narayana Rao, D.No. 31-22-21, Machavaram, Vijayawada, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **07.06.2023** in O.A.No.203 of 2020 for **Rs.22,99,684.04 Ps** with future interest **@ 10.00%** p.a. with monthly rests from 20.02.2020 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after 15th day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY - SCHEDULE

Item No.1: An extent of undivided 36.00 sq.yards out of 754.40 sq.yards of house site along with a semi constructed Flat No.104 in the Ground Floor of Pavan Residency with nearest D.N0.6-105, Samatha Nagar in R.S.No.740, 740/3, situated at Nuzvid, Krishna District within Nuzvid sub-registry is bounded by: **East:** Kancharla Krishnaiah house and house site of Kancharla Venkaiah to some and house and house site at Tadepu Padmavathi to some extent, **South:** House and house site of Velpuri Ramaiah, **West:** Municipal Road, **North:** House and house site of Sanga Venkata Subbamma now in possession of Sanga Nagendra Rao. **Item No.2:** An extent of 1050.00 sq.ft flat no.104, Ground floor, Pavan Residency with nearest D.No. 6-105, Samatha Nagar in R.S.No.740, 740/3. situated at Nuzvid, Krishna District within Nuzvid sub-registry is bounded by: **East:** Common Corridor, **South:** Open to sky to some extent steps and lift to some extent, **West:** Open to sky, **North:** Open to sky.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 30th December 2024)

(B.N.S.V.S.K.BANGARRAJU).
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని,
విజయవాడ-520010. ఫోన్: 9326716091,
E-mail:ubin0816094@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం.
ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది: 27-03-2025 — **సమయం:12:00 Pm నుండి 5:00 Pm వరకు**

1) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ పద్మావతి జనరల్ ట్రేడర్స్ ప్రొ.జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి 2) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి,** డోర్ నెం. 41/25/1, బైరెడ్డి వారి స్ట్రీట్, కృష్ణలంక, విజయవాడ-13.
స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం గన్నవరం సబ్‌రిజిష్టరి, మడలవారిగూడెం పంచాయితీ, సూరంపల్లి గ్రామం & సూరంపల్లి శివారులో ఆర్.యస్.నెం.388/10, 388/11 2.18 సెంట్ల ఇళ్ళస్థలంలో విస్తీర్ణంలో 166.66 చ॥గ॥ల లేదా 139.37 చ॥అ॥ల స్థలం (ప్లాట్ నెం.18) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డికి చెందిన ఆస్తి ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.21- 30అ॥ దక్షిణం: ప్లాట్ నెం.19- 50అ॥ పశ్చిమం:30అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.17- 50అ॥. సేల్ డీడ్ నెం.1836/2013 తేది: 21-03-2013
ది. **27-11-2023** నాటికి **రూ॥ 10,18,216/-** (పది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల పదహారు రూపాయిలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **7,50,000/-** — ధరావత్తు ధర రూ. **75,000/-**

2) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, హెచ్.నెం.బి-18,విజయనగర్,షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం గడగ్ జిల్లా,కర్నాటక, **3) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **4) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, ఫ్లాట్ నెం.యస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, యస్.బి.ఐ రోడ్డు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం వద్ద ఉన్న ఆర్ ఎస్.185/1ఏ మరియు 186/1ఏ లో 639 చ.గ మొత్తం విస్తీర్ణంలో 72 చ.గ అవిభక్త వాటా: తూర్పు: చిన్న సీతామహాలక్ష్మి స్థలం,దక్షిణం: పంచ్యాత్ రోడ్, పశ్చిమం: పంచ్యాత్ రోడ్, ఉత్తరం: కంటమనేని మాధవి లత స్థలము. షెడ్యూల్-బి: ఒక అసంపూర్తి ఫ్లాట్ ఎస్-1, "శ్రీ సాయి రెసిడెన్సీ" రెండవ అంతస్తులో 1149 చ.అ.ల ప్లింత్ వైశాల్యం మరియు షెడ్యూల్-ఏ లో చూపిన స్థలంలో నిర్మించబడిన 191 చ.అ సాధారణ ప్రాంతం: తూర్పు: ఓపెన్ టూ స్కై, తదుపరి ఫ్లాట్ ఎస్-2 దక్షిణం: ఓపెన్ టూ స్కై, పశ్చిమం: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: సాధారణ కారిడార్ మరియు ఓపెన్ టూ స్కై.
ది. **31-03-2021** నాటికి **రూ॥ 19,80,992.36** పై (పంతొమ్మిది లక్షల యనభై వేల తొమ్మిది వందల తొంభై రెండు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **15,84,000/-** — ధరావత్తు ధర రూ. **1,58,400/-**

3) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ షేక్ కరిముల్లా,** తండ్రి: షేక్ బయాజీద్ వలీ మరియు **2) శ్రీమతి బుస్రా ఇఫ్రాత్,** భర్త: షేక్ కరిముల్లా, యద్దనపూడి వారి వీధి, విధ్యాధరపురం, విజయవాడ-12.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుటపల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం.151/2లో మొత్తం 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల విస్తీర్ణంలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్ అపార్ట్‌మెంట్‌లో జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-5 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.పై నాలుగు సరిహద్దుల మధ్య 1650 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.
ది. **01-02-2019** నాటికి **రూ॥ 36,54,676.80** పై (ముప్పై ఆరు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఆరు మరియు యనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **18,45,000/-** — ధరావత్తు ధర రూ. **1,84,500/-**

4) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **2) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. & ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **3) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **4) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, ఎఫ్ నెంబర్-301 2వ ఫ్లోర్ శ్రీ మారుతీ ప్లాజా,కానూరు,విజయవాడ-7, **5)శ్రీ యడ్ల వంశీ సాయి (దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: యడ్ల శ్రీను, **6) శ్రీ యడ్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు-విద్యా రుణం),తండ్రి:**వై సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్.నెం.236, 2వ అంతస్తు, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర,న్యూ పి&టి కాలనీ,పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్ ఏ:కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రెడిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం ఆర్.ఎస్.18/5, ఆర్ ఎల్ పీ.96/2011,ఆర్.ఎస్.18/5(పీ), ప్లాట్ నెం.11,12తో మొత్తం విస్తీర్ణం 476.66 చదరపు గజాల స్థలం: తూర్పు: యర్రంశెట్టి దేవి లలితాంబ ఆస్తి-78చ.అ, దక్షిణం: కలిదిండి వెంకాయమ్మ ఆస్తి-55చ.అ, పశ్చిమం: దేవరాజుగట్టు నాగశివకుమార్ ఆస్తి ఇతరులు-78చ.అ రోడ్డులో 58చ.అ పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం 476.66 చ.గ.లు లేదా 398.54 చ.మీ.ల విస్తీర్ణంలో 38 చ.అ.లు లేదా 31.77 చ.అ ఫ్లాండ్ యొక్క అవిభక్త పేర్కొనబడని ఉమ్మడి వాటా అన్ని సౌలభ్యం హక్కులతో కలిపి.షెడ్యూల్ బి: పైన పేర్కొన్న మొత్తం షెడ్యూల్-ఏ లో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో ఒక అపార్ట్‌మెంట్‌లు నిర్మించబడ్డాయి, దీనిలో ఫ్లాట్ నెం.301,2వ అంతస్తులో యడ్ల రామలింగేశ్వరి,భర్త:యడ్ల శ్రీను సేల్ డీడ్ నెం.7750/2012 తేదీ.05-11-2012,ఎస్.ఆర్.ఓ పటమట సరిహద్దులు: : తూర్పు:ఓపెన్ టూ స్కైదక్షిణ:ఓపెన్ టూ స్కైపశ్చిమ:ఓపెన్ టూ స్కైఉత్తరం:ఓపెన్ టూ స్కై(రోడ్ సైడ్). పైన ఉన్న నాలుగు సరిహద్దుల మధ్య 746చ.అ.,(ప్లింత్ ఏరియా 157చ.అ.,కామన్ ఏరియా 100చ.అ.అడుగులు,కార్ పార్కింగ్ ప్రాంతం దాని అన్ని సౌలభ్యం హక్కులతో.
ది. **02-03-2023** నాటికి **రూ॥ 26,76,400.67** పై (ఇరవై ఆరు లక్షల డెబై ఆరు వేల నాలుగు వందలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **19,08,000/-** — ధరావత్తు ధర రూ. **1,90,800/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **https://baanknet.com**. and **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. **9326716091 (M)**, బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0816094@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : **03-03-2025** — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : **విజయవాడ** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - నందిగామ : పదిలో విద్యార్థులు అధిక మార్కులు సాధించాలని ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి ప్రజ్ఞ వికాసం మోడల్ పరీక్షలో అధికమార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నందిగామ శ్రీఅక్షర విద్యా సంస్థల చైర్మన్ గడిపూడి శ్రీరామ్ పాల్గొని బహుమతులు అందజేశారు. నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నందిగామ మండల వైజ్‌గా అధిక మార్కులు సాధించిన వారికి బహుమతులు ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మండలం ఫస్ట్, సెకండ్, మూడో బహుమతులు ఇచ్చారు. మండల మొదటి బహుమతి షేక్ హసిఫా - 89 మార్కులు, రెండో బహుమతి అరుణ్ కుమార్ -85, మూడో బహుమతి షేక్ నాసీమ -82 విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీఅక్షర విద్యాసంస్థల చైర్మన్ గడిపూడి శ్రీరామ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్య ఎంతో కీలకమని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు షేక్ జాహిదా, నాయకులు నరసింహ, అభిషేక్, అమీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాతలను సన్మానిస్తున్న దృశ్యం

వెల్వడం గ్రామానికి సిసి కెమెరాలు

ప్రజాశక్తి - మైలవరం : వెల్వడం శ్రీ బాల కోటేశ్వర స్వామి కమిటీ వారు వెల్వడం గ్రామానికి సీసీ కెమెరాల నిమిత్తం 3,50,000 రూపాయలను మంగళవారం పోలీస్ శాఖ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం వల్ల గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్న తెలుసుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలను ఘనంగా సన్మానించారు. ప్రవాస భారతీయులు లక్కిరెడ్డి అనిమిరెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, వై రాజశేఖర్ రెడ్డి, ఎల్ కష్ణారెడ్డి, ఏ అంకిరెడ్డి, శ్రీనివాసరావు, కే హనిమిరెడ్డి, ఎస్ కష్ణారెడ్డి, పి బాలకష్ణారెడ్డి, కె.వెంకటనారాయణ రెడ్డి, సిఐ దాడి చంద్రశేఖర్, ఎస్‌కె సుధాకర్, బాల కోటేశ్వర స్వామి యువజన సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్‌లో జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 54వ జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా భద్రత వారోత్సవాలను బొగ్గు సంభాళింపు విభాగం ఛీఫ్ ఇంజినీర్ టి.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండి ప్రతిష్టమైన భద్రతా సూచనలను, సలహాలను పాటించాలన్నారు. ఆస్తినష్టం, ప్రాణనష్టం జరుగకుండా మన సంస్థ ప్రగతి పథంలో పయనించటానికి పాటు పడాలన్నారు. భద్రతకు ప్రాముఖ్యతను పెంచి పూర్తిస్థాయిలో ప్రమాదాలను నివారించాలన్నారు. తదుపరి పర్యవేక్షక ఇంజినీర్ బొగ్గు సంభాళింపు విభాగం ఎ.సాంబశివరావు మాట్లాడుతూ బొగ్గుసంభాళింపు విభాగంలో పనిచేస్తున్న వారు బొగ్గు దుమ్ములో ఎక్కువగా ఉండవలసి వస్తుందన్నారు. అందువల్ల తప్పనిసరిగా మాస్కులు ధరించాలన్నారు. ప్రమాదకర పరిస్థితులు ఎక్కువగా ఉంటాయని, తప్పని సరిగా స్వయం రక్షణ్ సామాగ్రిని ధరించాలని సూచించారు. యూనిఫామ్ ధరించాలని పేర్కొన్నారు. కర్మాగారల మేనేజర్ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ అందరు విధిగా రక్షణసామాగ్రి ధరించి ప్రమాదాల రేటును "0" స్థాయికి తీసుకురావాలన్నారు. పర్యవేక్షక ఇంజనీర్ పరిపాలనా విభాగం కె.వి.నాగేశ్వరరావు, పర్యవేక్షక ఇంజనీర్స్ ప్రదమ దశ టి.యు. యన్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజినీర్ ద్వితీయ దశ తిరుమలప్రసాద్, పర్యవేక్షక ఇంజినీర్ పంచమ దశ మల్లికార్జున్, పర్యవేక్షక ఇంజినీర్ ఇఅండ్‌సి వెంకటరావు, బొగ్గు సంబాళింపు విభాగము సాంబశివ రావు, లక్ష్మీ ప్రభాకరశాస్త్రి డివిజనల్ ఫైర్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.వెంకటేశ్వరరావు, ప్రత్యేక రక్షణ దళ (ఎస్.పిఎఫ్) అసిస్టెంట్ కామెండెంట్ టి.కృష్ణమాచారి పాల్గొన్నారు.

సైన్స్ ఎక్స్‌పోలో వినూత్న ప్రదర్శనలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం నిర్వహించారు. ఒకటి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలతో వివిధ సైన్స్ ప్రయోగాలను చేసి ప్రాజెక్టులను పాఠశాలలో ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ విధమైన సైన్స్ ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెరగడమే కాకుండా మక్కువ పెరుగుతుందని చదవడం కంటే ఈ విధమైన ప్రయోగాల ద్వారా ఎక్కువ విషయాలను తెలుసుకుంటారని అన్నారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్‌లోని 100కు పైగా వివిధ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను వీక్షించడానికి తల్లిదండ్రులు ఉత్సాహం చూపారు. సైన్స్ టీచర్లు నవీన, మల్లీశ్వరి, సంధ్య కార్యక్రమం నిర్వహించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు : కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని, ఈ నెల 15 నాటికి 100 శాతం తాగునీటి సరఫరా పథకాలూ క్రియాశీలం కావాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. వేసవి తాగునీటి సరఫరా కార్యాచరణపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ విస్తరణాధికారులు, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు తదితరులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ 286 గ్రామ పంచాయతీలు, 794 ఆవాసాల్లో 19 సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, 366 రక్షిత నీటి సరఫరా పథకాలు, 63 చిన్న రక్షిత నీటి సరఫరా పథకాలు, 439 డైరెక్ట్ పంపింగ్ పథకాలు, 7,917 చేతిపంపులు ఉన్నాయని.. దాదాపు ఇవన్నీ పనిచేసే స్థితిలో ఉన్నాయని, ఇంకా ఏవైనా పునరుద్ధరణ, మరమ్మతుల పనులు ఉంటే తక్షణమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వనరులకు సంబంధించి ఫ్లషింగ్ లేదా పూడికతీత, బోరుబావులు, ఇతర బావులను లోతు చేయడం వంటి పనులు ఏవైనా చేయాల్సి ఉంటే క్రాష్ కార్యక్రమం ద్వారా పటిష్ట ప్రణాళికతో సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఇందుకు మండల స్థాయి కమిటీలు చొరవ చూపాల న్నారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు.. చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ చలివేంద్రాల కార్యకలాపాలను నిరంతరం సమీక్షించాలని, పారిశుధ్య పనులూ చేపట్టాలని స్పష్టం చేశారు. రీఫిల్లింగ్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పశు పక్ష్యాదులకూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మిగిలిన ప్రాంతాలతో పోల్చితే విజయవాడలో అధిక ఉష్ణోగ్రతలు, వేడిమి పరిస్థితులు ఉంటాయని.. దీన్ని దష్టిలో ఉంచుకొని బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్ల తదితరాల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.విద్యాసాగర్, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి

సిపిఎం కార్పొరేటర్ బోయి సత్య బాబు విజ్ఞప్తి

స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగర పాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో నిర్మాణ పనులు ప్రారంభించిన రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మంగళవారం నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థకు చేరిన రిటైనింగ్ వాల్ ఇటీవల కాలంలో వర్షానికి పడిపోగా నగర పాలక సంస్థ అధికారులకు రిటర్నింగ్ వాలు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేయగా, 16 లక్షలు మంజూరు చేసి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయటానికి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంత నివాస ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణ పనుల వలన ఎవరికి ఎలాంటి అసౌకర్యం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ పర్యటనలో డివిజన్ సిపిఎం నాయకులు ఇ.రాజు, పి.మహేష్, జి.దుర్గారావు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆహారంపై అవగాహన

మమత చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి.శ్రీదేవి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తల్లిగర్భం నుండి బాహ్యప్రపంచంలోకి చిన్నారులు వచ్చిన మొదటి 1000 రోజులు ప్రతి మనిషి జీవితంలో చాలా ముఖ్యమైనవి. ఆ 1000 రోజులు జీవితాన్ని నిర్దేశిస్తాయని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గణపతిరావు రోడ్డులోని మమత చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి.శ్రీదేవి అన్నారు. చిట్టినగర్‌లోని కలరా ఆసుపత్రి ప్రాంగణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉదయం ప్రపంచ ఊబకాయ దినం సందర్భంగా ఆశావర్కర్ల సమావేశంలో ఊబకాయ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఎంతో విలువైన సమాచారం అందించారు. పసి పిల్లలు పుట్టినప్పుడు ఉన్న బరువు పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యమన్నారు. పుట్టగానే గంట లోపు తల్లి పాలివ్వాలి. సిజేరియన్ అయినా కూడా గంటలోనే తల్లి పాలివ్వాలని తెలిపారు. మొదటి 6 నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలన్నారు. 6 నెలలు నిండిన తర్వాత ఘనాహారం మొదలు పెట్టాలన్నారు. ఉప్పు, మైదా, పంచదార దూరంగా ఉండాలని, ఏ కంపెనీల బిస్కెట్లు ఐనా పిల్లలకు పెట్టొద్దని ఆమె సూచించారు. ఉప్పు 1 సంవత్సరం నిండేంతవరకు పెట్టకూడదన్నారు. క్యారెట్, కూరగాయలు ఉడికించి పెడితే మంచిదన్నారు. స్వయంగా తీసుకుని తినే అలవాటు చెయ్యాలని డాక్టరు శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మీ, కో ఆర్డినేటర్ సుధీర్ కుమార్, టిబి నియంత్రణ విభాగానికి చెందిన లలిత, సిబ్బంది, భవ్య ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక రాణిగారితోట సుందరయ్య గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక అమరావతి ఐ హాస్పిటల్ డాక్టర్ ఎన్ వేణు సహకారంతో ఐ మెగా మెడికల్ క్యాంప్ మంగళవారం జరిగింది. దీనిలో 126 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరము అయినవారికి కళ్ళ జోళ్లు ఇచ్చారు. ఐ డ్రాప్స్ ఇచ్చారు. వచ్చిన వారిలో 20 మందికి పైగా సర్జరీ చేయించుకోవాల్సి ఉంటుందని , వీరందరికీ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా సర్జరీ చేయడం జరుగుతుందని డాక్టర్ వేణు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి కృష్ణ, సుందరయ్య గ్రంథాలయం కమిటీ కన్వీనర్ హరినారాయణ మాట్లాడుతూ ప్రతి మంగళవారం సుందరయ్య గ్రంథాలయం ఆవరణలో కంటి పరీక్షల క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమరా వతి ఐ హాస్పిటల్ సహకారం ఉంద న్నారు. కృష్ణలంక, చలసాని నగర్, రాణిగారి తోట, బాలాజీ నగర్, రామలింగేశ్వర్‌నగర్ ప్రాం తాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. సిపిఎం తూర్పు సిటి కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన జీవన్‌కు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తెలంగాణ స్టేట్ పారా బ్యాడ్మింటన్ స్టేట్ టోర్నమెంట్‌లో జగ్గయ్యపేట పట్టణంలో కెవికె ఇండోర్ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్న ఎన్.జీవన్ హైదరాబాద్ ఆర్ఆర్‌సి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 1న జరిగిన టోర్నమెంట్‌లో మొదటి బహుమతి (గోల్డ్ మెడల్) సాధించారు. దీనితో ఈ నెల 20న మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జీవన్‌ను, శాప్ కోచ్ గోపీలను అభినందించారు.

సూర్యకర్ పథకంపై ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవి కాలం దృష్ట్యా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ ఆధ్వర్యంలో కార్యాలయానికి వచ్చే ప్రజలకు, పక్షులకు మంగళవారం చలివేంద్రం ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలో సోలార్ సిస్టమ్‌ను గ్రామానికి చెందిన ఎం.చంద్రశేఖర్ గృహానికి ఏర్పాటు చేశారు. మోడల్ గ్రామ పంచాయతీ బూదవాడ గ్రామ పంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం ఎన్.వేంకటేశ్వరరావు, వెలుగు సిబ్బంది, బూదవాడ, ధర్మవరప్పాడు తండా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని పాలేటి ఒడ్డున గల శివ పంచాయతన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణానికి వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన యాత్రికులు నాగమణి జ్యువెలర్స్ కాకరపర్తి గురువంశీ, నవీన్ కుమార్ సోదరులు ఆలయ కమిటీ సభ్యులకు 2,16,116, నకిరికంటి శ్రీనివాసరావు, పద్మప్రియ (పప్పీ) దంపతుల 40 వసంతాలు నిండిన వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు 1,01,116 విరాళంగా అందచేశారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

తాగునీటి సమస్య రాకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రానున్న వేసవిలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ గ్రామీణ నీటి సరఫరా, మున్సిపల్, ఇరిగేషన్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో వేసవిలో తాగునీటి సమస్యకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి లీకైన పైప్ లైన్లు, చేతిపంపులకు మరమ్మతులు చేపట్టడం వంటి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అవసరమైన పనులకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. మచిలీపట్నం, పెడన మున్సిపాలిటీలకు తరకుటూరు స్టోరేజ్ నుంచి తాగునీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఏప్రిల్ నెలలో కాలువలకు నీటిని విడుదల చేసినప్పుడు పూర్తిస్థాయిలో నింపాలన్నారు. అదేవిధంగా గ్రామీణ శివారు ప్రాంతాలలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్లతో తాగునీటిని అందించాలన్నారు. గుడివాడలోని టిడ్కో గహ సముదాయాలకు సరఫరా చేస్తున్న నీరు సరిపోవటం లేదని, నీటి వనరులను పెంచాల్సిన అవసరం ఉందని అధికారులు కలెక్టర్ దష్టికి తీసుకురాగా, ప్రస్తుతం సమస్య తలెత్తకుండా ఉండేందుకు అదనంగా ట్యాంకర్లతో సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక అధికారి నటరాజన్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, సిపిఓ గణేష్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీలకు శేషసాయి ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం: జాతీయ స్థాయి అండర్ 14 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు కృష్ణా జిల్లా నుండి పోలుకొండ కష్ణ శేషసాయి

ఎంపికైనట్లు ఫెన్సింగ్ శిక్షకులు ధనియాల నాగరాజు మంగళవారం తెలిపారు. నూజివీడు సెయింట్ మేరీస్ హైస్కూల్లో 8వ తరగతి విద్య నభ్యశిస్తున్నాడు. ఫెన్సింగ్ క్రీడ పట్ల అమితమైన ఆసక్తిని పెంచుకున్న కష్ణ శేష సాయి గన్నవరం క్రీడాప్రాంగణం లో శిక్షణ ప్రారంభినట్లు అయన తెలిపారు. మార్చి 1,2 తీదీలలో కంచికచర్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 శాబర్ క్రీడా విభాగం వ్యక్తిగత పోటీలో ప్రతిభ కనబరచి కాంశ్య పతకం కైవసం చేసుకున్నట్లు నాగరాజు తెలిపారు. మార్చి రెండవ వారంలో పాండిచ్చేరిలో జరగబోయే జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ అండర్ 14 బాలుర రాష్ట్ర జట్టు తరపున కృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ధనియాల వివరించారు. నైపుణ్యం ప్రదర్శించిన కష్ణను జిల్లా కార్యదర్శి నాగం సతీష్ బాబు అభినందించారు.

ఆకుకూరలతో వాణిజ్య ఉత్పత్తుల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-మోపిదేవి: కూరగాయల రాజధానిగా పేరొందిన మోపిదేవి మండల పరిధిలోని కోసూరు వారి పాలెం గ్రామంలో ఆకుకూరలు కూడా బాగా పండిస్తారు ఆకుకూరలను ప్రోసెసింగ్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారుచేసి అధిక లాభాలు సాధించేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కోసూరువారిపాలెం గ్రామంలో నిర్వహించారు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల బందం గ్రామంలోని మహిళలకు తక్కువ వినియోగం లో ఉన్న ఆకుకూరలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డా.డి.సుధారాణి ఆకుకూరల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరల ప్రాధాన్యతను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి.కృష్ణవేణి వివిధ రకాల ఆకుకూరలను వాటిలో లభించే పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు, వివిధ విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించి మునగాకులో లభించే పోషకాల మరియు మునగాకు యొక్క ప్రాముఖ్యతను వివరించి మునగాకు కారం పొడిని తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో సస్య రక్షణ శాస్త్రవేత్త డా.కె.రేవతి తదితరులు పాల్గొన్నారు.

వాణి విద్యానికేతన్‌లో సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం వీరవల్లి వాణీ విద్యా నికేతన్ స్కూల్ నందు ఘనంగా సైన్స్ ఎక్స్ పో సంబరాలు మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. డాక్టర్ సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు ఎన్నో రకాలైన బయోడైవర్సిటి కంజెర్వేషన్, హ్యూమన్ బ్రైన్ అండ్ హార్ట్, ఎలక్ట్రోలైసిస్ ఆఫ్ వాటర్, సోలార్ ఎనర్జీ కన్వర్షన్, న్యూటన్స్ పెశడ్యులమ్ వంటి మొదలైన మోడల్స్ మరియు ఎక్స్పరిమెంట్స్, ఐ త్రీడీ మోడల్, ఆర్టిఫిసీయల్ ఇంటిలిజెన్స్, యాంటీ గ్రావీటీ వీల్, మేల్ ఫీమేల్ ఐడెంటిఫికేషన్, ఫైర్ అలారం, లేజర్ సెక్యూరిటీ అలారం, ఫ్రీ ఎనర్జీ వాటర్, ఎలక్ట్రో స్కోప్, కీడ్నీ వర్కింగ్, చంద్రయాన్ -3, గ్యాస్ లీకేజీ డిటెక్టర్, ఫోటోస్ స్తింథసిస్, పర్యావరణ పరిరక్షణ రోడ్డు ప్రమాదాల నివారణ సంబంధించిన ప్రాజెక్ట్ లు తయారు చేసి వాటి గురించి ఎంతో చక్కగా వివరించారు కోతులు బెడద నివారించేందుకు

కార్బైడ్ గన్ లాంటి వినూత్నంగా తయారుచేసిన ప్రాజెక్ట్ లు విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ అనేది మానవుని జీవితం ఓ భాగమైందన్నారు. మూఢనమ్మకాలు నివారించడం సైన్స్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు అనంతరం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుత రోజుల్లో పిల్లలకు సామాజిక విషయాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రతి రోజు అవగాహన కల్పించాలని సూచించారు. హెయిర్ స్టైల్స్ స్కూల్ నిబంధనలు మేరకే ఉండాలన్నారు. పాఠ్యాంశాలు మినహా పిల్లలను సెలఫోన్లు, సోషల్ మీడియా దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

విజయకుమార్‌కు మంత్రి అభినందన

ప్రజాశక్తి-గన్నవరం: వ్యాయామ విద్య ద్వారా ఎంతోమంది గ్రామీణ పట్టణ విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయడంలో గన్నవరం మండలం చిన్న అవుటపల్లి గ్రామానికి చెందిన అంతర్జాతీయ

క్రీడాకారుడు జి. విజయకుమార్‌ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వ్యాయామ విద్యారంగంలో విజయ్ కుమార్ సేవలు వెల కట్టలేనివని అన్నారు. ఉత్తమమైన విద్య మెళుకువలతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఇటీవల మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో జరిగిన 21వ జాతీయ జంప్ రోప్ క్రీడలలో సన్నీ ద్వితీయ, అయేషా తృతీయ పతకాలు సాధించి జపాన్ దేశంలో జరగబోయే అంతర్జాతీయ క్రీడలలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే గొప్ప ఉదాహరణ అని అన్నారు. అలాగే ఫెన్సింగ్, షూటింగ్ బాల్ క్రీడలలో కూడ ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారని విజయ్‌కుమార్‌ని అభినందించారు.

కోటయ్య ఉరుసు ఉత్సవం

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక కొత్తపేటలోని శ్రీ కోటయ్య స్వామి ఆలయంలో 15వ ఉరుసు మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామి వారికి అభిషేకాలు, అలంకరణలు, పూజలు జరిపారు. ఈ సందర్భంగా శ్రీకోటయ్యస్వామిని ఎంఎల్ఏ యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్ బాబు, మాజీ ఎంపిపి తుల్లిమిల్లి ఝాన్సీలక్ష్మి, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరరావు పలువురు పుర ప్రముఖులు, కష్ణ బలిజ సంఘం నేతలు దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి సన్నిధిలోనే లడ్డూ ప్రసాదాన్ని వీసం శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు వేలంపాటలో రూ. 3,100 దక్కించుకున్నారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్న సమారాధన జరిపారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీకోటయ్యస్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. కష్ణ బలిజ సంఘం నేతలు వీసం నాగబాబు, మొవ్వ కిరణ్, అత్తులూరి కొండలరావు, కోలా వెంకట నాగేశ్వరరావు, వీసం వెంకటసత్యానారాయణ, తుపాకుల సుబ్రమణ్యం, అత్తులూరి దుర్గాప్రసాద్, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చలమలశెట్టి ట్రస్ట్ చేయూత

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం ఐదుగుళ్ళపల్లి గ్రామములో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కొక్కిలగడ్డ వెంకటేశ్వరరావు కుటుంబానికి చలమలశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, దుస్తులు బాధితుని ఇంటి వద్ద ట్రస్ట్ సభ్యులు కమ్మిలి నాగేశ్వరరావు, కటకం జగన్మోహనరావు, చిలంకుర్తి వాసు, ట్రస్ట్ మేనేజరు చలమలశెట్టి పాండురంగారావు అందజేసినారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజరు మాట్లాడుతు అగ్ని బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు చలమలశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ వారు సమాజనికి చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా బాధితులను సత్వరం ఆదుకోవాలని కోరారు.

కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి-నాగాయలంక: నాగాయలంక హైస్కూల్ పూర్వ విద్యార్థుల వితరణ 1977-78 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు, అడ్వకేట్ ఉప్పల వెంకటేశ్వరరావు తరపున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగాయలంక ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ 80 వేల రూపాయల విలువ చేసే డెల్ కంపెనీ కంప్యూటర్లు రెండు, హెచ్‌పి కంపెనీకి సంబంధించిన ప్రింటర్ భవిరి శంకర్‌నాథ్, బాబు మాస్టర్, పివిజి కృష్ణ, సైకం వెంకటేశ్వరరావు, యడ్లపల్లి శ్రీమన్నారాయణ, భీమా బాబురావు, చిట్టా హరేకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌పిని కలిసిన ప్రొబేషనరీ ఎస్ఐలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

యూనిఫామ్ అనేది అధికారంలా కాకుండా బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పి ర్.గంగాధరరావు సూచించారు. ఎస్సై శిక్షణానంతరం జిల్లాకు కేటాయించబడిన 20 మంది ప్రొబేషనరీ ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావును మర్యాద పూర్వకంగా కలిసారు. నూతనంగా పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న ప్రొబేషనరీ ఎస్ఐలకు జిల్లా ఎస్పీ హదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఉన్నది ప్రజల ధన, మాన, ప్రాణ, రక్షణ కొరకు అని గుర్తెరిగి ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. విధి నిర్వహణలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా, క్రమశిక్షణ, నిజాయితీ, పారదర్శకత కనబరుస్తూ బాధితులకు తక్షణ న్యాయం అందించేలా కషి చేయాలన్నారు. ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించాలన్నారు. స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్‌బి, ఏఆర్, క్లూస్ టీం, ముఖ్య విభాగాల యందు విధులు, వాటి యొక్క ఫంక్షనింగ్ ఏ విధంగా ఉంటుందో, అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ కేసుల దర్యాప్తు

వేగవంతంలో, వివిధ సిబ్బంది చేసే విధులు అన్నిటి గురించి క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే బాధిత మహిళలు, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరు కష్టించి పని చేయాలన్నారు. ప్రజల యొక్క సమస్యల పై తక్షణమే స్పందించి పరిష్కారం చూపిస్తామనే నమ్మకాన్ని కల్పించాలనే, తదితర అంశాలపై జిల్లా ఎస్ పి దిశానిర్దేశం చేశారు. చట్టాల పట్ల అవగాహన పెంచుకుని ప్రజలకు నిష్పక్షపాతంగా న్యాయాన్ని అమలు చేయాలని, భయ పక్షపాతాలు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు.

పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామపంచాయతీ పరిధిలో పాత పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో నిన్నటి వరకు మురుగునీటికి నిలయంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ మంగళవారం పారిశుధ్య సిబ్బందిచే మెరుగుపరిచారు మోపిదేవి గ్రామపంచాయతీ సర్పంచ్ మేరీ రాణి కార్యదర్శి ఎం శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్థానికులు ఇబ్బంది మేరకు ఆ ప్రాంతంలో మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు అయితే సమస్య మళ్ళీ ఉత్పన్నం కాకుండా తూము ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు ప్రజల విజ్ఞప్తి మేరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో అంచనాలు వేయించి అవసరమైతే అక్కడ చిన్న కల్వర్టు నిర్మాణానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా కార్యదర్శి తెలియజేశారు సమస్య మురుగునీటి సమస్య పరిష్కారం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

6న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మైలవరం : ఆశ వర్కర్స్ సమస్యల పరిష్కారానికై ఈనెల 6న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ పిలుపునిచ్చారు. ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం చంద్రాల పిహెచ్‌సి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పంద కాపీని విడుదల చేసి సంవత్సరం దాటిందని నేటికీ ప్రభుత్వ జీవోలు విడుదల చేయలేదని పని ఒత్తిడి, అనారోగ్యంతో ఆశ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.రమణ, శైలజ, జయలక్ష్మి, సంతోషం పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ మట్టి ఖర్చులు తదితర ఒప్పంద జీవోలను విడుదల చేయాలని కోరుతూ 2025 మార్చి 6న విజయవాడలో జరిగే రాష్ట్రవ్యాప్త ధర్నా జయప్రదం చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా కొండపల్లి రూరల్ పిహెచ్‌సిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్స్ సంక్షేమ పథకాలు, ఒంటరి మహిళ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - తిరువూరు : రబీ సీజన్లో అధిక దిగుబడి సాధించడానికి తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయా ధికారి పద్మ సూచించారు. మండలంలోని ముష్టికుంట్ల, చౌటపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. పొట్టదశలో ఉన్న వారిలో తెగుళ్ళు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. పంటలు సాగుచేసే రైతులు విధిగా ఈక్రాప్‌లో వివరాలు నమోదు చేయాలని, రైతుసేవా కేంద్రాల్లో ఇప్పటివరకు 5188 రైతులకు సంబంధించిన 13,274 ఎకరాలలో వేసిన పంటలు నమోదు చేశామని తెలిపారు.

ఎంపియుపి స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో సెయింట్ ఆన్స్ ఆర్‌సిఎం ఎంపియుపి పాఠశాల యాన్యువల్ డే సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ క్లాసుల్లో చదువుల్లో క్లాస్ టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ సిస్టర్ మేరీ యాంటో, ప్రిన్సిపల్ సిస్టర్ వైశాలి, కౌన్సిలర్ కంచేటి గీతారాణి, మాజీ కౌన్సిలర్ కటికల అనిల్, దగ్గుపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

బెల్టు షాపులపై దాడి : ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్టు షాపులపై దాడులు చేసి ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. తిరువూరు మండలంలోని ఆంజనేయపురంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న బొల్లెపోగు వెంకటరత్నం నుండి 9, బజ్జూరి శ్రీనివాసరావు నుండి 10, గుంజి వెంకటేశ్వర రావు నుండి 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏ కొండూరు మండలం రామచంద్రపురంలో పంబి వెంకటేశ్వర రావు నుండి 35, వెంకటేశ్వర రావు నుండి 20, గంపలగూడెం మండలం, దుందిరాలపాడులో నోముల లోకేష్ నుండి 8, తిరువూరు మండలం వావిలాల గ్రామానికి చెందిన డొక్కా మోహనరావు నుండి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా రేపూడి, గొల్లమందల గ్రామంలో కాపుసార నియంత్రణ చేస్తామని గ్రామస్తులు చేత ప్రతిజ్ఞ చేయించినట్లు పేర్కొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంగళవారం యన్.టి.ఆర్ జిల్లా రిజిస్ట్రార్ పివివి దుర్గా ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గతంలో సుమారు 44 కోట్ల చిల్లర ప్రభుత్వ టార్గెట్‌లో 2023 ఏప్రియల్ నుండి 2024 మార్చి నాటికి 10,788 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌తో సుమారు 39 కోట్ల 17 లక్షల ఆదాయంతో 34 శాతంగా ఉంది. ప్రస్తుతం 59 కోట్ల 18 లక్షల టార్గెట్ రావల్సి ఉండగా 2024 ఏప్రియల్ 2025 మార్చి నేటి వరకు 8601 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తో 29 కోట్ల 83 లక్షల ఆదాయం మాత్రమే వచ్చిందన్నారు. దీనితో గత ఏడాది కన్న 1049 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లు తగ్గటమే కాకుండా 18 శాతం ఆదాయం ఈ కార్యాలయం నుండి తగ్గిందన్నారు. ఇప్పటికే మల్కాపురం, ముచ్చింతాల రిజిస్ట్రేషన్ కొనసాగడం లేదన్న మీడియా వారి సమాచారంతో అత్యవసరంగా డిఆర్ ఉన్నతాధికారి డిఐజితో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యను తిరిగి రిజిస్ట్రేషన్ కొనసాగించాలని పరిష్కరించారు. ఇదేకాకుండా ఎక్కడ లేని సమస్య జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి నవంబర్ 2023 నుండి నేటి వరకు రావాల్సిన సెస్ టిడి

అమౌంట్ అందక పంచాయతీలు ఇబ్బందులు పడుతున్నాయన్న మీడియా వారి ప్రశ్నలకు ఇది జిల్లా కలెక్టర్ దృష్టిలో కూడా ఉందని, పంచాయతీ పెండింగ్ అమౌంట్‌ను త్వరలో ఏప్రియల్‌లో వారికి చెల్లిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే క్లర్క్, ఆఫీస్ సబార్డినేట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఎటువంటి అభ్యంతరం లేని ఓటియస్‌కు పట్టాలకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బిల్డర్లతో రిజిస్ట్రేషన్ పెంచడానికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్, సిబ్బంది, బిల్డర్స్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి - ఎ.కొండూరు : కొత్త వాహన చట్టం అమల్లోకి వచ్చినందున నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై జరిమానాలు తప్పవని ఎస్ఐ చల్లా కృష్ణ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు మైలవరం ఎసిపి వై.ప్రసాదరావు పర్యవేక్షణలో, మంగళవారం తిరువూరు విజయవాడ జాతీయ రహదారిపై ఎ.కొండూరు మండలం చీమలపాడు ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కొత్త చట్టం ప్రకారం రూ.1000 జరిమానాతో పాటు మూడు నెలలు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే రూ.5,000, ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తే రూ.1000 ప్రమాదకరమైన డ్రైవింగ్‌కు మొదటిసారి రూ.10వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 7,8,9,10 వార్డు సచివాలయాల్లో నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి మంగళవారం పర్యటించారు. వార్డు సచివాలయాల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది హాజరుకావాలని కోరారు. సచివాలయ పరిధిలో శానిటేషన్, తాగునీరు, విద్యుత్ దీపాల కొరత, రోడ్ల నిర్మాణం, ఇటువంటి సమస్యలు ఏమైనా ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే ఎంఎల్ఎ సౌమ్యతో సంప్రదించి పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ పరిధిలోని కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, టిడిపి నాయకులు తోటకూర సూర్యనారాయణ, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - వన్ టౌన్ : అమ్మ సేవా చారిటబుల్ ట్రస్ట్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక 48వ డివిజన్ రాయప్పరాజు విధి చిట్టినగర్ విజయవాడలో నివాసం ఉంటున్న గుండపురెడ్డి నితిన్ (21)కి ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు రెండు కాళ్ళు చచ్చుపడిపోయాయి. ఈ నేపథ్యంలో మంగళవారం అమ్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఆర్ మాధవ సహకారంతో వారికి నెల రోజులకు సరిపడే బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

ఎంపి శివనాథ్‌ని కలిసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)ని నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి సోమవారం ఎన్టీఆర్ భవన్ విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో నందిగామ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు, రానున్న కాలంలో వేసవి ఎద్దడి తట్టుకునేలా మంచినీటి ప్రణాళికలపై తగిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సూచనలతో సమగ్ర నివేదికతో కొద్ది రోజుల్లోనే కలిసి త్వరితగతిన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ స్థానిక ఎమ్మెల్యే సౌమ్య, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండవ శ్రీనివాస రావు, సజ్జా అజయ్, కొల్లూరు వెంకటేశ్వర రావు, భుజంగ రావు, చిరుమామిళ్ళ కృష్ణ, హరి కిరణ్ పాల్గొన్నారు.

ఆలపాటికి సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఘనమైన విజయం లభించిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం గుంటూరులో ఎంఎల్‌సి ఎన్నికల్లో అధిక మెజారిటీలో ఉన్న ఆలపాటి రాజాను నందిగామ టిడిపి నాయకులు సన్మానించారు.

హుండీ ఆదాయం రూ. 4 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, మల్లేశ్వర మహ మండపం 6వ అంతస్తులో నిర్వహించిన యాత్రికులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా 26 రోజులకు గానూ రూ.4,07,39,829 (నాలుగు కోట్ల, ఏడు లక్షల, ముప్పై తొమ్మిది వేల, ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు) నగదు రూపంలో, 700 గ్రాముల బంగారం, 550 గ్రాముల వెండి రూపంలో లభించాయి. ఆన్‌లైన్ ద్వారా యాత్రికులు ఈ – హుండీ ద్వారా రూ.2,81,386 కానుకలు, మొక్కుబడులు చెల్లించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.రామచంద్రమోహన్, ఉప కార్యనిర్వహణాధికారి ఎం.రత్నరాజు పర్యవేక్షించారు. వన్‌టౌన్ పోలీసులు, ఎస్‌పిఎఫ్ పోలీసులు హుండీలు లెక్కించారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - వత్సవాయి : చదువుతో పాటు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా అవసరమని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వేగినేటి రమణ అన్నారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ ఎఎస్ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ హైస్కూల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు వ్యాసరచన పోటీలు ఎంతో అవసరం అని అన్నారు.. లింగ సమానత్వం సాధించడానికి పురుషుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సమాజంలో ఎన్ని మార్పులు జరిగినప్పటికీ ఇంకా మహిళలకు పూర్తి స్వేచ్ఛ, సాధికారత రాలేదని ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. వ్యాసరచనకు సంబంధించి విద్యార్థులకు నాగేశ్వరరావు, సత్యనారాయణ పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు సుమలత న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరంజన్, దానయ్య ,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్ నూతన పథకం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 'ఐసిఐసిఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్'.నూతన పథకాన్ని పరిచయం చేస్తున్నట్లు సంస్థ. చీఫ్ ప్రొడక్ట్ అండ్ఇ డిస్ట్రిబ్యూషన్. ఆఫీసర్ అమిత్ పాల్టా ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక పొదుపు ఉత్పత్తి, వినియోగదారులకు లిక్విడిటీని అందిస్తూనే హామీ ఇవ్వబడిన తక్షణ ఆదాయాన్ని అందిస్తుంది అన్నారు.. ఈ ఉత్పత్తి కస్టమర్లకు హామీ ఇవ్వబడిన ఆదాయం ఎప్పుడు ప్రారంభించాలో ఎంచుకోవడం సహ, హామీ ఇవ్వబడిన ఆదాయం వ్యవధి, మెచ్యూరిటీ సమయంలో వారు పొందగల మొత్తం వంటి వాటిని సైతం ఎంచుకునే అవకాశం అందిస్తుందని తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఫైరాఫీసర్ మార్కొండ్రు పేర్కొన్నారు. విఎంసి ఫైర్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం వస్త్రలత హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారస్తులకు, వారి సిబ్బందికి అవగాహన కార్యక్రమం కల్పించారు. అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వల్ల స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మార్కొండ్రు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, వస్త్రలత హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ చెత్త సేకరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గుంటుపల్లి గ్రామాన్ని జిల్లా పంచాయితీ అధికారి లావణ్య మంగళవారం సందర్శించి ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసి క్లాప్ మిత్రులకు అందించ వలసినదిగా ప్రజలను కోరారు. గ్రామములో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గూర్చి అవగాహన కల్పించి, తడి చెత్త నుండి వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని, వర్మీ కంపోస్ట్ ఉపయోగాలను వివరించారు.

గండేపల్లిలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలంలోని పెండ్యాల, గండేపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కె.విజయ్ కుమార్ పాల్గొన్నారు. రైతులకు పంట నమోదు అవశ్యకత, సబ్సిడీ లో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు., కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేర కు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయిం చుకోవాలన్నారు.. రబీ సీజన్‌లో పంట నమోదు చేసుకోవాలన్నారు. సాగులో ఉన్న పంట పొలాలను పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహా యకులు గౌతమ్, గోపీనాథ్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వారోత్సవాలు

ప్రజాశక్తి - నందిగామ : ప్రపంచ మహిళా దినోత్సవం వారోత్సవాలు మంగళవారం నందిగామలో నిర్వహించారు. నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఇన్చార్జి సిడిపిఓ కృష్ణకుమారి ఆధ్వర్యంలో మాగల్లు, లింగాలపాడు, నందిగామ సెక్టార్ అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు.

శ్రీరాములుకు ఘన నివాళి

వర్థంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నరసింహారావు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మర్రెడ్డి శ్రీరాములు ఐదో వర్థంతి వేడుక సందర్భంగా యాకమూరు గ్రామంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శివ నాగేంద్ర తదితరులు మర్రెడ్డి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నరసింహారావు మాట్లాడుతూ శ్రీరాములు సమాజానికి చేసిన సేవలు, సిపిఎం పట్ల ఉన్న నిబద్ధత, నిజాయితీని కొనియాడారు. జన విజ్ఞాన వేదిక ద్వారా సమాజానికి, విద్యార్థి లోకానికి మూఢనమ్మకాలపై కనువిప్పు కలిగించారని అన్నారు. పార్టీ తరపున పోరాటాలు సాగించి పేదలకు న్యాయం చేయడానికి అహర్నిశలు శ్రమించారని, ఉద్యమకారునిగా నిలిచి ఎంతో మందికి స్ఫూర్తిదాతగా నిలిచారని అన్నారు. శ్రీరాములును ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో యువత నడవాలని అన్నారు. ఈ సందర్భంగా వరుణ్ కార్డియాక్ సైన్సెస్ విజయవాడ, మర్రెడ్డి శ్రీరాములు ఛారిటబుల్ ట్రస్ట్, రాధా లక్ష్మీ హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో వందలాది మందికి వైద్య చికిత్సలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గాదె కనకదుర్గ, ఎంపీటీసీ బొమ్మారెడ్డి రోజా రాణి, కొమ్మమూరు గ్రామ సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సిపిఎం నాయకులు కె.కొండలబాబు, బి.రాజేష్, ఎన్.గోపాల్, పి.లక్ష్మణరావు, కే.వై.కే.రెడ్డి, కే.విశ్వమోహన్, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడివాడ : ప్రమాదానికి గురైన కార్మికునికి రూ.పది వేలు చెక్కును అందించినట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గుడివాడ 17వ వార్డు ఆదర్శనగర్‌కు చెందిన కార్మికుడు అర్జ నాగ శ్రీనివాసరావు ఆటోనగర్లో పనిచేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు చేతి గూడు జారి ప్రమాదానికి గురవ్వగా ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆటోనగర్ కమిటీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఎస్.కె మొహిద్దిన్ బాష, ఎండి రషీద్ బేగ్, కూనపురెడ్డి రాంబాబు, కల్వకుంట నాగరాజు, ఎస్కే కాజా, ఎస్ కే రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



పంట కాల్వలోకి కలుషిత నీరు

ప్రజాశక్తి-నందివాడ: మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో దోసపాడు ఛానల్ పంట కల్వలో ఆక్వా చెరువుల నుంచి వచ్చే విషపూరితమైన నీరు పంట కాలువలో వదలడం వల్ల కాలువలో చేపలన్ని మత్యువాత పడ్డాయి. దీంతో గ్రామాల్లో ఉన్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పంట కాలవ నుండి వచ్చిన నీరు సాగు, తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నామని చేపల చెరువు నుండి వచ్చే విషపూరితమైన నీరు వలన రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. కలుషితమైన నీరు పంట కాలువలో చేరి విపరీతమైన దుర్వాసన రావడం వలన అటువైపు వెళ్లే వాహనదారులు దుర్వాసన భరించలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, డ్రైనేజీ, ఫిషరిష్ అధికారులు తమకేమీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

తడి, పొడిచెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా పంచాయతీ కార్యదర్సులు పని చేయాలని డిఎల్‌పిఓ సీతారామయ్య పేర్కొన్నారు. మచిలీపట్నం మండలంలోని అరిసేపల్లి గ్రామ పంచాయతీలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డుల నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారు చేసుకునే పద్ధతి, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ పై మచిలీపట్నం, పెడన, గూడూరు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్సులకు, పారిశుధ్య కార్మికులు (క్లాప్ మిత్ర) లకు జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎల్‌పిఓ సీతారామ్మయ్య ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ నిర్వహణ పద్ధతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గురించి వివరించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం దాని నిర్వహణలో అవలంభించాల్సిన పద్ధతులను, వెర్మీ కంపోస్ట్ తయారు చేయు విధానంపై అవగాహన కల్పించారు. తదనంతరం కళా జాతర నిర్వహించారు. పలువురు క్లాప్ మిత్రాలను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని మచిలీపట్నం ఈఓపిఆర్‌డి ఎ.బాలకృష్ణారావు పర్యవేక్షించారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: విధి నిర్వహణలో మెరుగైన సత్వర సేవలందించడం ద్వారా వినియోగదారుల మన్ననలు పొంది సంస్థ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి కష్ణనాయక్ అన్నారు. జాతీయ లైన్మేన్ దినోత్సవం పురస్కరించు కుని మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలం దించిన 40 మంది లైన్మేన్లకు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన నిరంతర సత్వరసేవలందిస్తూ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తూ సంస్థల సర్వతోముఖాభివద్ధికి కషి చేస్తున్న క్షేత్రస్థాయిలో సాంకేతిక సిబ్బంది సేవలు ఎనలేనివని కొనియాడారు. ఉయ్యూరు ఏడీ ఈ

హేమకుమార్, ఏఈ బసవశాస్త్రులు, రూరల్ ఏఈ నాగేశ్వరరావు, చల్లపల్లి ఏఈ నా గమల్లేశ్వరరావు, అవనిగడ్డ ఏఈ సత్యనారాయణ, నాగాయలంక ఏఈ వెంకటరాజు, కో డూరు ఏఈ గోపి పాల్గొన్నారు.

స్వీయ సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశకి-మోపిదేవి: మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా బహిరంగ

ప్రదేశాలలో మహిళా సంరక్షణ అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మోపిదేవి ఎస్సై కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినులకు స్వీయ సంరక్షణపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోలవరపు జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం జయంతి తెలిపారు. **గుడ్లవల్లేరు:** మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్‌వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మహిళలు ఆన్లైన్ వేధింపులకు గురైతే భయపడకుండా తల్లిదండ్రులకు, అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE::NANDIGAMA
I.A.No.1001/2024, OS.No.266/2019.

Between:
Bandlamudi Srinivasa Rao. .... PETITIONERS
And
Tammana Naga Manikantha and another.. .... RESPONDENTS.

To
2. Kadiyala Subba Rao, S/o. Lakshmaiah, Hindu, Business, Aged about 54 years, resident of Popuru village, t Chandarlapadu Mandal, NTR District.

పై నంబరు పిటీషనులో పిటీషనర్ 1వ రెస్పాండెట్/వాదిపేర ది.27.9.2024న అయిన డిక్రీని రద్దు చేసి, పిటీషనర్ వాదనను విచారణ జరిపి తీర్పును యివ్వవలసినదిగా కోరుచు, ఎక్పార్టీ డిక్రీ రద్దు కోరుచూ పిటీషన్ దాఖలు చేసినాడు, సదరు పిటీషన్లో మీరు 2వ రెస్పాండెంట్ అయినందున, మీరు మీకు గల అభ్యంతరములు స్వతహాగా గానీ, ప్లీడరు ద్వారా గానీ, చెప్పగలందులకు 2025 సం॥ మార్చి నెల 10వ తేదీన 10.30 గంటలకు యీ కోర్టులో హాజరగుటకు వాయిదా యిచ్చియున్నారు. ఆరోజున మీరు ఈ పిటీషనులో సంజాయిషీ చెప్పుకొనుటకున్నూ శ్రీ కోర్టువారు వాయిదా యివ్వడమైనది. పై చెప్పబడ్డ దినమందు మీరు హాజరుగాకుండా తప్పిపోయే యెడల మీ పరోక్షమందు ఆ పిటీషనును విమర్శ చేసి తీర్మానించటమగునని మీరు తెల్సుకోవలసినది.

T.V.V.SANGAMESWARA SARMA
ADVOCATE, NANDIGAMA

IN THE COURT OF THE PRL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT NANDIGAMA
O.S.NO. 230/2022

Between:
M/S. M.V.R. College of Engineering & Teachnology
Rep. by its Employee Mr. Aravapalli Jayaram, Beside Hanuman Statue on NH9, Paritala Village, Kanchikacerla Mandal, Krishna Dt-521190.
- Plaintiff
and
Gosala Vijayababu, S/o. Venkata Ratnam, R/o. D.No. 61-20-8/3, V.M. Ranga Road, Ramalingeswara Nagar, Krishnalanka, Vijayawada-520013, NTR District.
- Defendant

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్డువారు ఎన్ని సార్లు సమన్ల పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు ది. 10-3-2025న ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానింప బడును. (By Court Order)

సుంకర వెంకట సురేష్, గాలి అమర్‌నాథ్‌రెడ్డి
వాది తరపున న్యాయవాదులు
విజయవాడ, సెల్: 984912567

వేలం ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో - నూజివీడు
ఇ.పి.నెం. 42/2014 ఇన్
ఓ.యస్.నెం. 29/2011

బిట్వీన్ :
లంకా వెంకట సాంబశివరావు (డైడ్) వగైరాలు ...డి. హెచ్. ఆర్స్
మరియు
మావులూరి యోహన్ ...జె.డి.ఆర్

కృష్ణాజిల్లా, కానుమోలు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామ ఆర్.యస్.నెం. 197/7బి లోని య. 1.11 సెంట్ల పల్లం భూమి పై నెంబరు డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి, పై నెంబరు జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండి ఈ డిక్రీ బాకీ క్రింద వేలం కావలసిన ఆస్తికి హద్దులు.

తూర్పు - నందమూరి సీతారామయ్య గారి భూమి
దక్షిణం - నందమూరి సీతారామయ్య గారి భూమి
ఉత్తరం - నందమూరి సీతారామయ్య గారి భూమి
పడమర - నందమూరి సీతారామయ్య గారి భూమి
ప్రస్తుతం నందమూరి కృష్ణారావు

పై తెలిపిన ఆస్థిని శ్రీ కోర్టు వారు **ది. 26-03-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు** బహిరంగ వేలం వేయుదురు. కావున కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును. (కోర్టు వారి అనుమతితో), **తదుపరి వాయిదా 02.04.2025వ తేదీ.**

డిహెచ్ఆర్ విలువ రూ. 3,00,000/-
అమీనా విలువ రూ. 4,50,000/-

మన్నం రమేష్
నూజివీడు డి. హెచ్. ఆర్ తరపు న్యాయవాది
ది. 04-3-2025 నూజివీడు
సెల్ నెం: 94402 57636

IN THE COURT OF THE XVI ADDI-TIOANL DISTRICT AND SESSIONS JUDGE: NANDIGAMA
(Under Hindu Minority and Guardianship Act, 1956)
G.W.O.P.NO. 02 OF 2025
(In the matter of sale of immovable property of the MINOR TURAKA NAGASREE., D/o. Turaka Ayodhya Rama, aged about 16 years.)
Between:
1. Turaka Sreelakshmi
2. Turaka Aadilakshmi ....PETITIONERS.
And
-NIL-. ......RESPONDENT.

పైన తెలియ చేసిన శ్రీ కోర్టు నందు మా క్లయింట్లు నందిగామ వాస్తవ్యులు అయిన తురక శ్రీలక్ష్మి అను వారి కుమార్తె మరియు తురక ఆదిలక్ష్మి గారి మనవడు అయిన నాగ గోపి చంద్. మైనర్ అయి నందున, తన పేరున గల దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిను అమ్ముటకు గాను పర్మిషను కొరకు, పై నెంబరు గల పిటిషన్ దాఖలు చేసుకొని యున్నారు. సదరు దిగువ షెడ్యూల్ అమ్ముటకు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల ది.17.3.2025 వ తేదిన వాయిదా రోజున మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు శ్రీకోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల ఆక్షేపణలు వున్న వారి పరోక్షమందు తీర్మానము చేయబడును.

షెడ్యూల్
An extent of 27 ½ sq. yds property in S.No.522/3 situated at Nandigama Town, Nandigama Municipality limits, Nandigama Mandal, Nandigama Sub-Registrer, N.T.R. District, within the jurisdiction of this Honourable XVI Additional District and Sessions Judge Court at Nandigama, being bounded by:
EAST : Property of Turaka Veladri.
SOUTH : Property of Turaka Aadilakshmi 2nd petitioner herein.
WEST : Road.
NORTH : Property of Battula Srinu.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో) **ఇట్లు**
షేక్ కరిముల్లా
న్యాయవాది, నందిగామ

గ్రామపంచాయతీ కార్యాలయం, పొక్కునూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 02 / 2025 **తేది : 4-3-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, పొక్కునూరు గ్రామపంచాయతీ పరిధిలో 2025-26 సం॥నకు అనగా ది. 01-4-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు ది. 10-3-2025న ఉదయం 11-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి గారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు 2-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్యం, స్వీపర్-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	2,000/-
2.	ఎలక్ట్రీషియన్-1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	2,000/-

సం॥ శ్రీమతి కొమ్మినేని విజయలక్ష్మి
సర్పంచ్,
గ్రామపంచాయతీ, పొక్కునూరు

సం॥ ఈదర రాజేష్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పొక్కునూరు

ప్లాంట్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

ఎబిసి ఆపరేషన్లకు మెరుగైన సౌకర్యాలు

నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్ల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం అజిత్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లోని ఎబిసి ఆపరేషన్స్ సెంటర్, బయోమెథనైజేషన్ ప్లాంట్స్‌ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ నిర్వహణ తీరును సంబంధిత అధికారుల వద్ద నుంచి కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్ల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, సర్జికల్ ఎక్విప్మెంట్ మరింత పెంచి, అనిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు మెరుగుపరచటానికి కావలసిన చర్యలన్నీ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అజిత్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ వద్దన్న బయోమిథనైజేషన్ ప్లాంట్‌ను సందర్శించి కూరగాయల వ్యర్థాల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జి డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, వెహికల్ డిపో ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

నిమ్రాలో ట్రాఫిక్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నిమ్రా దంత వైద్య కళాశాల విద్యార్థులకు సిపి ఎస్‌వి.రాజశేఖర్ బాబు, ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ ఆరుమిల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎడిసిపి జి.రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడిసిజి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటు తనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఆరుమిల్లి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రాంగ్ రూట్‌లోను, ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆధునికతతో పాటు సైబర్ క్రైంలు, మోసాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అందరు సురక్షితంగా చదువు పూర్తి చేసుకొని డాక్టర్లుగా జీవితాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐజి ఫణీంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ బి.లక్ష్మణరావు, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతో సమాజ వికాసం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళా చైతన్యంతోనే సమాజ వికాసం సాధ్యమవుతుందని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం యు.జి.సి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో 'విషింగ్ ట్రీ' పేరుతో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. తమ అభివృద్ధికి కారకులైన మహిళలను తలచుకుని, వారికి కృతజ్ఞతలు చెప్పడంతో పాటు వారి పేరుతో ప్లకార్డు రాసి మొక్కలకు వాటిని కట్టి, ప్రదర్శించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళలు అగ్రస్థానంలోకి రావాలని ఆకాంక్షించారు. అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ దేశపురోభివృద్ధిలో మహిళలపాత్ర కీలకమైందన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, ఉమెన్ స్టడీస్ సెంటర్ కన్వీనర్ శ్రీదేవి, సభ్యులు గౌతమి, వనమాదేవి, జి.సీతారత్నం, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి

మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఏడాది పొడవునా అలుపు లేకుండా కుటుంబ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినుల మానసిక సాంత్వన కోసం, శారీరక దఢత్వం కోసం ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖల మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎన్జీజీఓ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో బందర్ రోడ్‌లోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో మంగళవారం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రెండు శాతం ఉన్న క్రీడల కోటాను మూడు శాతానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీలో ప్రకటించారన్నారు. ప్రతి ఒక్క మహిళ ఏడాదిలో ఒక్క వారం రోజుల సమయాన్ని క్రీడలకు కేటాయించాలన్నారు. ప్రత్యేకించి మహిళా ఉద్యోగుల రక్షణ కోసం అవసరమైన చర్యలను తీసుకుంటుందన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జనగణమన గీతాలాపన మధ్య మంత్రి జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభిస్తూ గాలితో నింపిన బెలూన్లను ఎగురవేశారు. ఏపీ ఎన్జిజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతల ప్రయోజనాలను కాపాడటం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పోటీల్లో తొలుత టగ్ ఆఫ్ వార్ పోటీలు జరిగాయి. ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్

క్రీడా పోటీలు బెలూన్లు ఎగరేసి ప్రారంభిస్తున్నమంత్రి

స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడ పోటీలు జరిగాయి. మరో రెండు రోజులపాటు ఇతర క్రీడాంశాలలో పోటీలు జరగనున్నాయని ఏపీ ఎన్జీజీవో మహిళా ఉద్యోగుల సంఘం చైర్ పర్సన్ వి. నిర్మల కుమారి చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి. మాధవి,ఏఐఎస్ జి ఈ ఎఫ్ మహిళా కమిటీ కన్వీనర్ ఎం. రాజలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. జానకి, రాష్ట్ర కార్యదర్శి బి. తులసి రత్నం, రాష్ట్ర మహిళా విభాగం నాయకులు లలితాంబ, క్యాపిటల్ సిటీ బ్రాంచ్ అమరావతి మహిళా నాయకులు పాల్గొన్నారు. ఏపీ ఎన్జీజీవో అమరావతి సిటీ అధ్యక్షులు సివీ ప్రసాద్ బృందం నేతృత్వంలో స్టేడియంలో మహిళల క్రీడా పోటీలకు పూర్తిస్థాయి ఏర్పాటు చేశారు.

ప్రకృతి వ్యవసాయ ఉద్యమంలో భాగస్వాములవుదాం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మానవ మనుగడకు కీలకమైన ప్రకతి వ్యవసాయ ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని.. దశల వారీ కార్యాచరణతో సహజ సాగులో జిల్లాను నెం.1లో నిలిపేందుకు సమష్టి కషి అవసరమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మంగళవారం విజయవాడలోని లయోలా కళాశాల ఎదురుగా ఉన్న రైతు సాధికార సంస్థ ప్రకతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో రిసోర్స్ పర్సన్లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, మోడల్ మేకర్ ట్రైనర్లు తదితరులకు ప్రకృతి వ్యవసాయం-ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అన్నదాతల్లో ఉన్న అపోహలను తొలగించి.. ఆరోగ్యకర ఉత్పత్తులతో మొత్తం సమాజానికే మేలు కలిగించే సాగు విధానాలపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ర్యాలీలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమాలు, పొలం సందర్శనలు వంటివి నిర్వహించాలన్నారు. తాను సేంద్రియ వ్యవసాయంలో పిహెచ్‌డి చేసినట్లు తెలిపారు. సాగులో సేంద్రియ ఎరువులు, జీవ ఉత్ప్రేరకాలు, కషాయాలు/ద్రావణాలు తదితరాల వినియోగం వల్ల ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు చేతికందుతాయని కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

రైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలని... దశల వారీగా ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంచుతూ జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047లోనూ ప్రకృతి సాగు భాగంగా ఉందని వివరించారు. జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయ (జెడ్‌బిఎన్‌ఎఫ్) విధానాలు నేలకు.. ఆపై పంటకు స్వచ్ఛమైన సత్తువనిస్తాయని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ డీఎంఎఫ్ విజయకుమారితో పాటు ట్రైనర్లు డి.రవికుమార్, ఎ.వాణి, సీహెచ్ అంజిరెడ్డి, పి.రాజశ్రీ, వి.సింధు పాల్గొన్నారు.

ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి నందిగామ ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా భాను ప్రసాద్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. నందిగామ సీఎం రోడ్‌లో ఆయుష్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన 16 సెంట్ల స్థలంలో 25 పడకల ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. నందిగామలోని వివిధ స్వచ్ఛంద సంస్థలతో పాటు వివిధ కార్మిక, ప్రజాసంఘాలు, హిందూ, ముస్లిం, క్రైస్తవ ధార్మిక సంస్థలు, చెందిన 90 సంస్థల ప్రతినిధులు సంతకాలు చేసిన వినతి పత్రంతో పాటు ఎమ్మెల్యే సౌమ్య లేఖను జతచేసి ఎంపికి అందజేశారు. మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, పూర్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కాపా భానుప్రసాద్, కె.వి.ఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెచ్చా ఉమామహేశ్వరగుప్త ఎంపి కేశినేని చిన్నికి అందజేశారు. ఆయుష్ వైద్య విధానాలపైన ఆయుర్వేద, యోగ, హోమియో, యునానీ, సిద్ధ వైద్య విధానాలకు చెందిన రీసెర్చ్ కేంద్రాలతో పాటు బౌద్ధ వైద్య విధానమైనవి కూడా ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి, ప్రాచీన సాంప్రదాయ వైద్యవిజ్ఞానంలో దాగి ఉన్న గొప్పతనానికి

ఎంపిని కలిసిన హోమియో వైద్యులు డాక్టర్ కాపా భాను ప్రసాద్

సాంకేతికతను జోడించి ఆ వైద్య విజ్ఞాన ఫలాలను నందిగామ పరిసర ప్రాంతవాసులకు "ఆయుష్ గ్రిడ్" ద్వారా అందించాలని కోరారు. ఎంపి సానుకూలంగా స్పందించారు. ప్రపోజల్ వెంటనే ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మచ్చులు, స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి ఆయుష్ అధికారులతో తక్షణమే ఈ ప్రాజెక్ట్ వివరాలతో కూడిన ఎస్టిమేట్స్ తయారు చేయిస్తానని తెలిపారు. కేంద్ర ఆయుష్‌శాఖకు అందజేసి ప్రత్యామ్నాయ వైద్యవిధానాల పరిశోధనలకు పట్టుకొమ్మగా నందిగామను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎ56 5జీ, గెలాక్సీ ఎ36 5జీ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, అద్భుతమైన మేధస్సుతోకూడిన గెలాక్సీ ఎ56 5జీ, గెలాక్సీ ఎ36 5జీలనువిడుదల చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎస్.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సృజనాత్మకతను తిరిగి ఊహించుకోవడానికి అద్భుతమైన శోధన, దశ్య అనుభవాలతో, పూర్తిగా కొత్త డిజైన్ భాషతో, కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు మెరుగైన మన్నిక, పనితీరును కలిగి ఉంటాయని తెలిపారు. అలాగే బలమైన భద్రత, గోప్యతా రక్షణను సైతం కలిగి ఉంటాయి అన్నారు.. గెలాక్సీ ఎ56, గెలాక్సీ ఎ36 ఇప్పుడు సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్, పార్టనర్ స్టోర్‌లు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఉత్తమ లైన్‌మెన్లకు సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జాతీయ లైన్‌మెన్ దివాస్ సందర్భంగా ఇబ్రహీంపట్నం డివిజనల్ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వసంతరావు అధ్యక్షతన మంగళవారం లైన్ మెన్ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతో కష్టతరమైన వృత్తిని చిత్తశుద్ధితో చేస్తూ, నిత్యం ప్రజలకు సేవ చేస్తూ, విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇబ్రహీంపట్నం ఫోర్‌మెన్ సిహెచ్. శివాజీరావు, ఇబ్రహీంపట్నం లైన్‌మెన్ ఎన్.విశ్వనాధం, మూలపాడు జూనియర్ లైన్‌మెన్ జి.కాంతారెడ్డిని సన్మానించారు.

మహిళల పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఈలప్రోలు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అందరూ మహిళలు, బాలికలకు హక్కులు సమానత్వం సాధికారత అనే థీమ్ ఆధారంగా ఆరోగ్యకరమైన మహిళలు, సంతోషకరమైన మహిళలు పోషకాహార అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వెంకటేశ్వర థియేటర్ అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ జి.రమాదేవి పాల్గొని మై ప్లేట్ అని పోషకాహారం ప్రదర్శన, మిల్లెట్లు ఆరోగ్య ఆహారం గూర్చి వివరించారు. మహిళలతో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్.జమలమ్మ, ఎ.జ్యోతి, జి.సువర్చల, సత్య వేదం, హెల్పర్లు సీతామహాలక్ష్మి, ప్రియదర్శిని పాల్గొన్నారు.

సమస్యలపై వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ శివారు అనాసాగరం కాలనీ వాసులు మంగళవారం ఉదయం కమిషనర్ ఇవి రమణ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నివాసముంటున్న కాలనీవాసులు మాట్లాడుతూ తాము నివాసమున్న చోట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. రాత్రివేళలో పలు రకాల ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. వీధుల వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు శుభ్రం చేయాలని కోరారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో కంటే సమయానికి తాగునీరు అందిస్తున్నందుకు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ ఇవి రమణబాబు మాట్లాడుతూ తక్షణమే పరిశీలించి సమస్యకు పరిష్కారం చేస్తామని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.